విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 14, ఏప్రిల్ 2024 4పేజీలు

నామినేషన్ల సమయంలో అఫిడవిట్ అత్యంత కీలకం

- తప్పుడు సమాచారం ఇస్తే తిప్పలు - అన్ని కాలమ్స్ పూరించాల్సిందే - అఫిడవిట్ కు నోటరీ తప్పనిసరి

విశాలాంధ్ర- కొండాపురం : ఎన్నికల క్రతువులో అత్యంత కీలకమైన నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18న ప్రారంభం కానుంది. ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అయితే నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ అత్యంత కీలకమైంది. ఇందులో అభ్యర్థులు తమ వ్యక్తిగత వివరాలతో పాటు ఆస్తులు, అప్పులు, నేరచరిత్ర గురించి నిజాలు తెలపాల్సి ఉంటుంది. అఫిడవిట్లో తప్పుడు సమాచారం ఇస్తే న్యాయపరమైన చిక్కులు తప్పవు. ప్రత్యర్థులు అఫిడవిట్ పై కోర్టుకు వెళ్తే అనర్హత వేటు పడవచ్చు. అభ్యర్థులు ఫామ్- 26 ద్వారా ఎన్నికల నిబంధనలకు లోబడి అఫిడవిట్ సమర్పించాలి. అభ్యర్థులకు సంబంధం లేకపోతే ఆ కాలంలో వర్తించదు అని రాయాలి. స్థిర, చర ఆస్తుల వివరాలతో పాటు బ్యాంకు ఖాతాల్లోని నగదు, ఇతర డిపాజిట్లు, బంగారు ఆభరణాలు, వాహనాలు, తమపై ఉన్న కేసులు, పడ్డ శిక్షలు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అన్ని వివరాలకు నోటరీ తప్పనిసరి. నామినేషన్ సమయంలో అభ్యర్థి రిటర్నింగ్ అధికారి ముందు ప్రమాణం చేయాల్సి ఉంటుంది. అఫిడవిట్ సక్రమంగా లేకపోతే నామపత్రం తిరస్కరణకు గురవుతుంది.

చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికలనేపథ్యంలోజిల్లాసరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసినచెక్‌పోస్టులవద్దతనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం వెంకటాచలం సమీపంలోని టోల్‌ప్లాజా వద్దఏర్పాటు చేసిన స్టాటిటికల్ సర్వయివల్ టీం చెక్‌పోస్టును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాత్రి వేళలో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని, ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టు వాహనాలను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్ఎస్‌టి టీమ్ లీడర్ కళారాణిని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులను కూడా తనిఖీ చేయాలన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా రవాణా చేసే పార్శిళ్లను తనిఖీ చేసి సీజ్ చేయాలన్నారు. ప్రతి పార్శిల్‌కు బిల్లులను సరిచూడాలన్నారు. కలెక్టర్ వెంట డిఎస్పీ వీరాంజనేయరెడ్డి, సిఐ అంకమరావు వున్నారు.

పోలింగ్ నిర్వహణలో

పివోలు, ఏపీవోల పాత్ర ముఖ్యమైనది:జిల్లా ఎన్నికల అధికారి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ప్రిసైడిరగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల (పీవో/ఏపివో) పాత్ర ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ విధులను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎం హరినారాయణన్ పోలింగ్ అధికారులకు సూచించారు. శనివారం వెంకటాచలం సమీపంలోని క్యాబా ఇంజనీరింగ్ కళాశాలలో పివో, ఏపివోలకు నిర్వహిస్తున్న పోలింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ ఇస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్రఎంతో ప్రాధాన్యతతో సంతరించుకుంటుందని, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు 480 మంది పివోలు, ఏపివోలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈనెల15న మరో విడత శిక్షణ కార్యక్రమాన్నినిర్వహించనున్నారు. కలెక్టర్ వెంట సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు,ఎఆర్‌వో పూర్ణచంద్రరావు, డిటి మురళీ వున్నారు

రెడ్డిపాలెంలో

ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తాం:ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కోవూరు నియోజకవర్గంలోని రెడ్డిపాలెంలో ప్రజలు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారం చూపుతామని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. రెడ్డిపాలెంలో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగాగ్రామానికివచ్చిన ప్రశాంతిరెడ్డికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ సైకిల్ గుర్తుపై ఓటువేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెడ్డిపాలెం గ్రామంలో భూగర్భ జలాలు ఫ్లోరైడ్ తో నిండి ఉన్నాయని, ఈ సమస్యని అధిగమించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల న్నారు. తాను గెలిచిన వెంటనే ఈ గ్రామంలోని ప్రతి ఇంటికి శుద్ధమైన నీటిని కుళాయి కనెక్షన్ ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూసర్వేద్వారా గ్రామాల్లోని రైతులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఒక రైతుకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంటే ఆన్లైన్లో ఒకఎకరం, రెండుఎకరాలు ఇలా తక్కువగా చూపిస్తోందని, ఇదెక్కడి విడ్డూరమని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి సమస్యలు లేకుండా దీన్ని సరిచేస్తామన్నారు. గ్రామంలోని 45 ఎకరాల తిప్పను వైసిపి నేతలు ఆక్రమించారని ఆరోపించారు. గ్రామంలోని వీధుల్లో సిసి రోడ్లు కానీ, డ్రైనేజీలుగాని ఎలాంటి అభివృద్ధి జరగటం లేదని అన్నారు.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాబట్టి ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

చంద్రబాబు అబద్ధాలకోరు:విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తెదేపా అధినేత చంద్రబాబు అబద్దాలకోరని, అభివృద్ధి వ్యతిరేకి అని నెల్లూరు జిల్లా వైకాపా ఎంపీ అభ్యర్థి వి .విజయ సాయి రెడ్డి విమర్శించారు. శనివారం ఉదయం కందుకూరులోని వైకాపా కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, అభివృద్ధి నిరోధక శక్తి అయినటువంటి తెలుగు దేశాన్ని ప్రజలు ఛీ త్కరిస్తున్నారన్నారు. గత మూడు రోజుల నుండి తాను ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు రూరల్, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు గ్రామాల్లో పర్యటించినప్పుడు వైకాపా పట్ల ప్రజలు విశేషంగా స్పందిస్తు న్నారన్నారు .ఇది వైకాపా విజయానికి చిహ్నంగా ఆయన వివరించారు. తనతోపాటు ,ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ ను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ తాను గెలిచిన వెంటనే ప్రతి ఆరు నెలలకు ఒకసారి జిల్లాలో ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్లు నిర్వహించడంతోపాటు, నిరుద్యోగులకు చక్కని ఉపాధి అవకాశాల కోసం జాబ్ మేళాను కూడా ఏర్పాటు చేస్తామని విజయ సాయి రెడ్డి హామీ ఇచ్చారు. వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబు ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదన్నారు. రాష్ట్రంలో 87% లబ్ధిదారులు వాలంటీర్ వ్యవస్థ ద్వారా సేవలను సత్వరమే తమ తమ ఇళ్ల వద్ద పొందుతు న్నారని, ఈ వ్యవస్థను దుయ్యబట్టిన చంద్రబాబును అటు వాలంటీర్లు ,ఇటు ప్రజలు ఛీ కొడుతున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ విజయ సాయి రెడ్డిని తనను గెలిపించడం వల్ల నియోజకవర్గం బ్రహ్మాండమైన అభివృద్ధి బాట పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూపూడి ప్రభాకర్ రావు, కందుకూరు వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జెసిఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, వైకాపా నాయకులు రేణిమాల అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

మోసపూరితమైన అబద్ధాలను నమ్మొద్దు : ఆదాల

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలంలోని ప్రతి గ్రామీణ ప్రాంతంలోని ప్రతి సమస్యను నూటికి నూరుపాళ్ళు పరిష్కరిస్తానని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే ఐదు సంవత్సరాలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని 1500 కోట్ల రూపాయల నిధులతో అన్నివిధాల అభివృద్ధిచేసి రాష్ట్రంలోనేనంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తన లక్ష్యం నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి మాత్రమేనని ఆదాల స్పష్టం చేశారు. మే నెల13వ తేదీ జరగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం రూరల్ మండలంలోనిగొల్లకందుకూరుగ్రామంలోఆదాల ప్రభాకర్ రెడ్డి శనివారం సాయంత్రంనిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం సూపర్ డూపర్ హిట్ అయింది.ఎమ్మెల్యే అభ్యర్థిఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా గొల్లకందుకూరు గ్రామమంతా తరలివచ్చింది. అడుగడుగునా గొల్లకందుకూరు గ్రామస్తులు వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. రోడ్ షో కార్యక్రమంతో గొల్లకందుకూరు గ్రామంజనసంద్రమైంది. వేలాదిగా పాల్గొన్నారు.రోడ్ షో జనజాతరగా మారింది. భారీ బాణా సంచాలతో, మేళ తాళాలతో, అడుగడుగునా పూలవర్షంతో అభిమాన ప్రజా నాయకులు ఆదాల ప్రభాకర్ రెడ్డికి గొల్లకందుకూరు గ్రామ ప్రజలు ఘనస్వాగతాన్ని అందించారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్నియోజకవర్గం నుండి తనను నెల్లూరు ఎంపీ అభ్యర్థి

2లో

మోసపూరితమైన అబద్ధాలను నమ్మొద్దు : ఆదాల

(మొదటి పేజీ తరువాయి)విజయ సాయిరెడ్డిని గెలిపించాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యేఅభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి బెల్లంకొండ దొరసానమ్మ, ఎంపీటీసీ సభ్యులు గునపాటి సుధాకర్ రెడ్డి,గ్రామ వైసిపి నాయకులు పెంచల నారాయణ, బాబురావు, మహేష్, నెల్లూరు నగరమేరు పొట్లూరు స్రవంతి జయవర్ధన్, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి,మల్లిరెడ్డి కోటారెడ్డి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గంలో పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి హంసకుమార్ రెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి, బద్దెపూడి రవీంద్ర, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, పార్టీ నాయకులు ముదియాల రామిరెడ్డి, వల్లభనేని రమణమ్మ, లంక రామశివారెడ్డి, ఒట్టూరు సుధాకర్ యాదవ్, అల్లాడివినోద్రెడ్డి, సీహెచ్సూరిబాబు గొల్ల కందుకూరు వైఎస్ఆర్సిపి ,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అవసరం అంటే కనిపించే వ్యక్తి కాకాని

విశాలాంధ్ర-ముత్తుకూరు: పేదవాడికి ఏదైనా అవసరమంటే కనిపించే మొదటి వ్యక్తి తన తండ్రికాకాని గోవర్ధన్ రెడ్డి అని పూజిత తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, కొత్త దళితవాడ హలో తన తండ్రిని సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు మూడవ పర్యాయం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందిరమ్మ కాలనీకి తన తండ్రి శాసనసభ్యుడుగా ఎన్నికయ్యానాటికి కనీస మౌలిక వసతులు కూడా ఒక్కటి కూడా లేవన్నారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక తన తండ్రి శాసనసభ్యుడిగా ఈ కాలనీలో ఒక్క మట్టి రోడ్డు కూడా లేకుండా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేశారన్నారు. అలాగే కరోనా కష్టకాలంలో ప్రతి పేదవాడు పస్తులతో ఉండకుండా చూడాలన్న లక్ష్యంతో సుమారు మూడు కోట్ల రూపాయలతో బియ్యం, నిత్యవసర వస్తువులు తన తండ్రి నియోజకవర్గం లోని అందరికీ అందజేశారు అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతోని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కూడా ఏర్పాటు అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాష, వెంకటేశ్వర్లు, చీకిరి సీనమ్మ, సర్పంచులు బూదూరు లక్ష్మి, దువ్వూరు హరిక రెడ్డి, నాయకులు కాకుటూరు లక్ష్మణ రెడ్డి, జావిద్, బడా భాయ్, రహీం, జమీల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరికి ఓటేద్దాం కందుకూరి అభివృద్ధికి బాటేద్దాం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: గడిచిన ఐదేళ్లలో కందుకూరు పట్టణ అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈసారి సైకిల్ గుర్తుకు ఓటువేసి సమస్యలన్నీ పరిష్కరించుకుందామని కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య గారు అన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు ని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎంపీగా గెలిపించుకుంటే అంతా మంచి జరుగుతుందని చెప్పారు. కందుకూరు పట్టణంలోని 17వ వార్డు, తూర్పు కమ్మపాలెంలో శనివారం సాయంత్రం స్థానిక నేతలు, మహిళలతో కలిసి సౌజన్య గారు ఇంటింటి ప్రచారం చేశారు. నియోజకవర్గంతో సంబంధంలేని వ్యక్తులు ఓట్ల కోసం వస్తున్నారు, వారు చెప్పే మాటలు విని మోసపోవద్దు, స్థానికుడైన ఇంటూరి నాగేశ్వరరావు కి ఒక అవకాశం ఇవ్వండి అంటూ స్థానికులను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దివి శ్రీనివాసరావు పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, స్థానిక నాయకులు జంపాల శ్రీకాంత్, రావి వెంకటేశ్వర్లు, అమర రామలింగయ్య, బెల్లం వెంకటేశ్వర్లు, దివి వెంకటేశ్వర్లు, చిమట సుబ్బారావు, గోసు బాలకృష్ణ, అత్తంటి కృష్ణయ్య, అత్తంటి మాధవరావు, సంగా పాండురంగారావు, ఆముదాలపల్లి శ్రీనివాసులు, చేకూరి వీరా స్వామి, ఉన్నం కృష్ణమోహన్, బిజెపి నాయకుడు జొన్నాదుల రాఘవులు, ఆముదా లపల్లి మాల్యాద్రి, కాకుమాని మాలాద్రి, దివి కోటేశ్వరరావు, గుమ్మడి బ్రహ్మయ్య, య ల్లా కృష్ణారావు, ఆముదాలపల్లి లోకేష్, కాకుమాని శ్రీనివాసులు, కూకట్ల శ్రీనివా సులు, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, ఆముదాలపల్లి ధనలక్ష్మి, సుభాషిణి,కవిత,పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

అవినీతి చేసిన ఎమ్మెల్యే పోటీ నుంచి తప్పుకోవాలి

- ఇంటి ముందు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయలేదని నిరూపించాలి
- నియోజకవర్గంలో గ్రావెల్ మట్టి ఇసుక దోచేసింది ఎమ్మెల్యే
- కావలి నియోజకవర్గంలో ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం
- టీడీపీ - బిజెపి - జనసేన నేతల మండిపాటు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గం లో భారీ అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పోటీ నుంచి తప్పుకోవాలని కావలి టిడిపి - బిజెపి - జనసేన నాయకులు డిమాండ్ చేశారు. శనివారం టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, జనసేన జిల్లా కార్యదర్శి సమన్ వెంకటసుబ్బయ్య మాట్లాడారు. కావలి నియోజకవర్గం లో నిజాయితీపరుడైన కావ్య కృష్ణారెడ్డి ఒకవైపు, భారీ అవినీతికి పాల్పడ్డ రామిరెడ్డి ప్రతాప్ మారెడ్డి మరోవైపు పోటీ పడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే తాను అవినీతి చేసి ఉంటే పోటీ నుంచి వైదొలుగుతానని సవాల్ విసిరాడని, ఆయన నియోజకవర్గంలో ఎంత పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడో ప్రజలే సాక్ష్యులని అన్నారు. తన ఇంటి ముందు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి బ్యాంకును మోసం చేస్తూ లోన్ తీసుకున్న ఘనుడు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అని విమర్శించారు. బిట్రగుంట దగదర్తి కావలి పట్టణ కావలి రూరల్ లో ఆయన అవినీతికి అంతులేదన్నారు. కావలి పట్టణంలో ఎవరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినా ఎమ్మెల్యే కి దానిలో భాగస్వామ్యం ఉంటుందని, గ్రావెల్ లో తోలే ఒక్కో టిప్పర్ నుండి 3000 కమిషన్ ఉంటుందని, ఆర్డీవో కన్వర్షన్ చేసే భూములకు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ అయ్యే భూములకు వాటాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కావలి పట్టణంలో అసలు అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తుమ్మలపెంట రోడ్డు దుస్థితి ఏమిటో అందరికీ తెలుసని, కమిషన్ల కక్కుర్తితో ఫ్లైఓవర్ ఆగిపోయింది నిజం కాదా అని అన్నారు. కనీసం తన ఇంటి ముందు ట్రంకు రోడ్డు పనులు కూడా చేయించుకోలేకపోయాడని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఏదైనా అభివృద్ధి జరిగిందే తప్ప మరేమి జరగలేదని అన్నారు. అవినీతిలో నాకు భాగస్వామ్యం లేదు, మొత్తం సుకుమారెడ్డి చేశాడు అని చెప్పి పార్టీ నుంచి సస్పెన్షన్ చేసి ఎన్నికల సమయంలో నీ వెంట తిప్పుకుంటున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో కుంటలు కాలువలు కబ్జాలు చేసింది దాదులు చేయించింది నిజం కాదా? వీటిలో నిజం లేదు అనుకుంటే తడి బట్టలతో కలుగోలమ్మ గుడిలో ప్రమాణం చేస్తావా అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో చీప్ ట్రిక్స్ తో ప్రజలు మభ్యపెడుతూ ఏదో అభివృద్ధి జరిగిందని చెబుతున్నావని, కృష్ణారెడ్డి పై అభూత కల్పనలు చేస్తున్నావని మండిపడ్డారు. 2019లో ఎమ్మెల్యే గెలిచినప్పటి నుంచి ఆయన విశ్వరూపం మొదలుపెట్టాడని, మహిళలపై, నాయకులపై దాడులు, అట్రాసిటీ కేసులు, అమృత్ పథకం పైలాన్ విధ్వంసాలు, ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం వంటి చర్యలు చేపట్టాడని మండిపడ్డారు. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయడానికి పరిమితమయ్యాడు తప్ప అభివృద్ధిని మరిచాడని విమర్శించారు. 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన బీదమస్తాన్ రావు పై కూడా ఇలాగే విష ప్రచారం చేయించారని, విష ప్రచారం చేయటంలో ఎమ్మెల్యే దిట్ట అని మండిపడ్డారు. 2014 2019లో నువ్వు ఎమ్మెల్యే కావటం కోసం, నీ గెలుపు కోసం కృషి చేసిన వంటేరు పై దాడి చేయించింది నిజం కాదా? 2019లో నీపై పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే పై దాడి చేయించింది నిజం కదా? అని ప్రశ్నించారు. కావలిలో కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అని ప్రకటించంగానే వైసీపీలో వణుకు పుట్టిందని, అందుకే గోబెల్ ప్రచారం మొదలు పెట్టారని విమర్శించారు. మరోసారి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ఓటేసి కావలిని సర్వ నాశనం చేయొద్దని వారు కోరారు..

మెట్ట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో

అభివృద్ధి చేస్తాం: కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి: తెలంగాణ రాష్ట్రం రాజధాని హైదరాబాద్ లోని బి.యన్ రెడ్డి నగర్ లో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించినారు శనివారం కాకర్లకు వలస వాసులు అపూర్వ స్వాగతం పలికారు. అశేష జనవాహిని మధ్య యువత ఆడపడుచులు బి.యన్.రెడ్డి నగర్ వనస్థలిపురం ఎల్బీనగర్ దిల్ సుఖ్ నగర్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి మన ఉదయగిరి నియోజకవర్గ సభ్యులు అందరూ ఈ సమావేశానికి హాజరై కాకర్ల సురేష్ గారికి మేమున్నాము మీకు అని ధైర్యాన్ని నింపి మా అందరి ఓటు సైకిల్ గుర్తు మీద మా పవిత్రమైన ఓటు వేసి మిమ్మల్ని గెలిపించుకుంటాము అని ఘంటాపథంగా తెలిపారు. సభా ప్రాంగణం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి ఉదయగిరి ముద్దుబిడ్డ కాకర్ల సురేష్ తెలుగుదేశం జిందాబాద్ అంటూ చప్పట్లతో మారుమోగిపోయింది కాకర్ల సురేష్ గారిని పూలమాలతో శాలువాతో సత్కరించుకున్నారు. ఆదరించండి అండగా ఉంటాను నేనేంటో నిరూపించుకుంటానని కాకర్ల తెలిపారు. సమయం దగ్గర పడుతున్న తరుణంలో నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన వలస వాసులందరూ తమ గ్రామాలకు చేరుకొని తెలుగుదేశం గెలుపుకు కృషి చేయాలి అన్నారు. అనంతరం కొండాపురం మండలం గొట్టి గుండాల పాలెం గ్రామ సర్పంచ్ కోవి మాల్యాద్రి తోపాటు 60 కుటుంబాలు వైసీపీ ను వదిలి టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధరణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా వింజమూరు మండలం రావిపాడు మాజీ సర్పంచ్ మోత్కూరు హనుమంతరావు కొండపల్లి సురేష్ దంతులూరి శ్రీనివాసులు పవన్ కుమార్ మోత్కూరు రామాంజనేయులు మోత్కూరు హరీష్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో, కొండాపురం మండల కన్వీనర్ మారెళ్ళపల్లి ఓంకారం వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథ రెడ్డి కొండాపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేశ్వరరావు మారెళ్ళపల్లి రామయ్య ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారు పేరు ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆదాల అంటే అభివృద్ధికి మారుపేరని, ప్రజలుఈఎన్నికల్లోదీవిస్తేరూరల్ నియోజక వర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి చూపిస్తారని, ఆయన బిడ్డగా మాటిస్తున్నానని పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు 31వ డివిజన్లో శనివారం ప్రచారం నిర్వహించారు. స్థానిక వైసిపి నేతలతో కలిసి ట్రైలర్స్ కాలనీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఆదాల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంఛార్జ్ గా ఉంటూనే వేల కోట్ల రూపాయలతో రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, అదే ఎమ్మెల్యేగా ఉంటే ఇంకెంత చేస్తారో అర్థం చేసుకోవాలని ప్రజలకుసూచించారు.తన తండ్రి పాతికేళ్ల రాజకీయ జీవితంలో కుటుంబం కంటే కూడా ప్రజా జీవితానికే ఎక్కువ సమయం కేటాయించారని, ప్రజా సేవకుఆదాల ప్రభాకర్ రెడ్డి ముందుంటారని హిమబింధు పేర్కొన్నారు. వచ్చేనెల 13వ తేదీ జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఆదాల ప్రభాకర్ రెడ్డిని దీవించాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి ప్రతిపక్ష నాయకులకు కనిపించదా

ఉదయగిరి వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: వైఎస్ఆర్సిపి పాలనలో జగనన్న ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ప్రతిపక్ష నాయకులకు కనిపించదా అంటూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ తీరును ఉదయగిరి వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ప్రతి పంచాయతీలో గ్రామ సచివా లయాలు, రైతు భరోసా కేంద్రాలు ,విలేజ్ హెల్త్ క్లినిక్ లు వై.యస్. ఆర్సీపీ ప్రభుత్వంలో నిర్మించారని ఇవన్నీ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుకు కనిపించవని, నోరు ఉంది కదా అని ప్రతిపక్ష నేతలు వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అదే జగనన్న పాలనలో కుల మత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందాయన్నారు.రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఈతముక్కల బాలమురళి రెడ్డి ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. మురళి రెడ్డి ఆధ్వర్యంలో రాజగోపాల్ రెడ్డి పరిచయ కార్యక్రమం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రైస్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న హమాలీ లను, ధాన్యం డీలర్లను మేకపాటికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మేకపాటి కుటుంబం ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామన్నారు.

మామిడి రైతులకు మేలు చేస్తాం: విజయ సాయి రెడ్డి

విశాలాంధ్ర – ఉలవపాడు : ఉలవపాడు లోని జాతీయ రహదారి పై ఉన్న మామిడి తోటలో మామిడి రైతుల తో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మామిడి రైతుల కు మేలు చేస్తాను అని విజయ సాయి రెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలం లోని పలు కార్యక్రమాల లో పాల్గొన్న ఆయన మామిడి రైతుల తో మాట్లాడారు. వారి కోసం తమ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత మామిడి పుల్ఫీ ఫ్యాక్టరీ మరియు పరిశోధన కేంద్రం ఏర్పాటు కు కృషి చేస్తాను అని తెలిపారు. రైతులు పలువురు తమ కష్టాలను విన్నవించుకునే ప్రయత్నం చేయగా సాధ్యా పడలేదు అక్కడ కేవలం పార్టీ పదవులు అనుభవించే వారికి మరియు రైతుల పొట్టకొట్టే దళారుల అభిప్రాయాలు మాత్రం తీసుకున్నారు. సాధారణ రైతుల అభిప్రాయం కూడా తీసుకొని ఉంటే బాగుండేది అని పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం ఎస్సీ ల ఆత్మీయ కార్యక్రమం లో ఆయన పాల్గొని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ ,బుర్రా మధుసూదన్ యాదవ్,జూపూడి ప్రభాకర్,జడ్పిటీసీ అరుణ,వెలిచర్ల ధనకోటి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు వెలిచర్ల చంద్ర శేఖర్,చాకిచర్ల వైసీపీ నాయకులు పలమాల రామ కోటయ్య కో అప్షన్ ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఆనం సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచ్

ఇర్లపాడు నుండి50కుటుంబాలు టీడీపీ లో చేరిక

విశాలాంధ్ర –మర్రిపాడు: మండల పరిధిలోని బుధవాడ సర్పంచ్ మంచాల హరిబాబు, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు శనివారం ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారితో పాటు ఇర్లపాడుకు చెందిన గుర్రం నాగేశ్వరావు, గ్రామం లోని 50కుటుంబాలు ఆనం సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఆనం టీడీపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

కరోనాలో కాకానికి ఇల్లు వచ్చింది

పేద ఇల్లు కూలిపోయినాయి : సోమిరెడ్డి

విశాలాంధ్ర:– మనుబోలు: కరోనాలో కాకానుకు ఇల్లు వచ్చిందని పేదల ఇల్లు కూలిపోయాయని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు.మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు పొన్నూరు అశోక్, సుమన్ తేజ ఆధ్వర్యంలో బాణాసంచా మేళ తాళాలు గజమాల గుర్రాలతో అపూర్వ స్వాగతం పలికారు. వీరంపల్లి రోడ్డు నుండి భారి బైక్ ర్యాలీ ఎగిరే గుర్రాలు గ్రామంలో సందడి చేశాయి. జనసేన బిజెపి నేతలు గుర్రాలెక్కి నానా హంగామా చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. బండేపల్లి కాలువ పనులు చేయకుండా ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో తన విజేత అన్నారు. సర్వేపల్లి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. చెర్లోపల్లిలో స్వాగతం పలికిన వీరు అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో కేతం రెడ్డి నవీన్ రెడ్డి, వేణు రెడ్డి, నరసయ్య, మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, బొమ్మి సురేంద్ర, మస్తాన్ నాయుడు ,మధు నాయుడు, పచ్చిపాల చంద్రశేఖర్ రెడ్డి,పచ్చిపాల రామిరెడ్డి, మాసం బాబ్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యార్థులు అంబేద్కర్ మార్గంలో పయనించి

మంచి చదువులు చదువుకోవాలి

విశాలాంధ్ర –రాపూరు : ప్రపంచ మేధావి డా. బి. ఆర్ . అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో బాగంగా వెంకటగిరి నియేజకవర్గంలోని డక్కిలి మండలంలోని డక్కిలిలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా డక్కిలి మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ చౌడప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగా చౌడప్ప మాట్లా డుతూ విద్యార్థులు డాక్టర్ బి ఆర్ అంబేద్క ర్ మార్గంలో పయ నించి మంచి చదువులు చదువుకోవాలని, అయన బాటలో నడవాలని పలు విష యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమం నిర్వహకులు అంబేద్కర్ ధర్మ పోరాట సమితి డక్కిలి మండల నా యకులు దినేష్,మహేష్, యువరా జ్,గణేష్,రాఘవ ,విద్యార్థులకు అం బేద్కర్ జీవితం పై వ్యాస రచన పో టీలు నిర్వహించి ,విజేతలకు బహుమతులను అందజేశారు.

ఘనంగా చెంచురామయ్య వర్ధంతి

విశాలాంధ్ర– ఉదయగిరి: స్థానిక మాజీ శాసన సభ్యులు గంది పాలెం జలాశయ సాధన కర్త స్వర్గీయ పొన్నబోయిన చెంచు రామయ్య 22వ వర్ధంతిని శనివారం చెంచు రామయ్య నగర్ లో ఘనంగా నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నె బోయిన చెంచల బాబు యాదవ్ తండ్రి చెంచు రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గంలో కొనసాగిన ఏ శాసనసభ్యులు కూడా నియోజకవర్గ ప్రజలకు శాశ్వతమైన పని చేయలేదని ఒక్క చెంచు రామయ్య మాత్రం ఉదయగిరి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బయన్న, కలిగిరి మాజీ మండల అధ్యక్షులు మద్దసాని వెంకటేశ్వర్లు, దుత్తలూరు మాజీ మండల అధ్యక్షులు శ్రీకుర్తి రవీంద్ర బాబు,జనసేన నియోజకవర్గ నాయకులు కాశీరావు, ఎస్ ఆర్ పురం మండల మాజీ జడ్పిటిసి కలివెల జ్యోతి, కొండాయ పాలెం మాజీ సర్పంచ్ ఆవుల మధు,చల్లకొల్లు రమణయ్య, సుమన్ యాదవ్ ఉడతా. అంబటి మస్తాన్ యాదవ్,ఇలారి ఆర్మ్ స్ట్రాంగ్ రాజు, సందాని, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

వెంకటరావు నగర్ తెదేపాకు బిగ్ షాక్

విశాలాంధ్ర– ఉదయగిరి: స్థానిక మండల పరిధిలోని వెంగళరావు నగర్ లో తెలుగుదేశం పార్టీకి బిగ్ షాక్ తగిలింది శనివారం శనివారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీలో ఉన్న ముస్లిమ్ కుటుంబాలు షేక్ హనీఫ్ నివాసం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరినారు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి సాదరంగా ఆహ్వానిస్మారు.. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తన బావ అయినా చంద్రబాబు నాయుడు గెలిపించాలని తపనతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మహనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింల కోసం నాలుగు శాతం రిజర్వేషన్ ప్రవేశ పెడితే రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్ రద్దు చేస్తాం అనడం సబబు కాదు అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని పార్టీలో కచ్చితంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారు రానున్న ఎన్నికల్లో వైయస్ కాంగ్రెస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని మరోమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ప్రజల పైన ఉందన్నారు తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు యస్ కె . ఖాదర్ బాష, హనీఫ్, ఉమర్, ఖాజా హుస్సేన్, అహ్మద్ బాష తదితరులు కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమం లో మూలె వినయ్ కుమార్ రెడ్డి, కన్వీనర్ సిఎం. ఓబుల్ రెడ్డి, %ఖాజ% మోడి రామాంజనేయులు, అక్కి భాస్కర్ రెడ్డి, సీతారామ పురం మండలం నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పి సీ అల్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరికి ఇటుకబట్టీ వ్యాపారులు మద్దతు

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: హైదరాబాద్ లో స్థిరపడ్డ కందుకూరు నియోజకవర్గానికి చెందిన ఇటుక బట్టీల వ్యాపారులు కందుకూరు నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. వ్యాపారులంతా నాగేశ్వరరావుని, హైదరాబాద్ లోని దుండిగల్ ప్రాంతానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించి, తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వలేటివారి పాలెం మండలంలోని వలేటివారిపాలెం, కూనిపాలెం, రామచంద్రాపురం, పోకూరు శాఖవరం, కలవళ్ల తో పాటు లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన పలువురు ముఖ్యులు ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని ఉద్దేశించి నాగేశ్వరావు మాట్లాడుతూ, మన రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం చంద్రబాబు నాయుడు అవసరం ఎంతో ఉందని, మీరంతా హైదరాబాదులో స్థిరపడ్డ వారి మద్దతు కూడగట్టి, తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా చొరవ తీసుకోవాలని సూచించారు.

వైభవంగా శ్రీ మహావిష్ణువుకు ప్రత్యేక ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర –రాపూరు : రాపూరులోని మద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీఅయ్య ప్ప దేవాలయంలో శనివారం ప్రత్యే కంగా శ్రీశ్రీశ్రీ మహా విష్ణువుకు ఆలయ ప్రధాన అర్చకులు రాము స్వామి వేదమంత్రాల నడుమ వైభవంగా అభి షేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కన్నుల విందుగా దర్శించు కోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ కార్యనిర్వహణ కార్యదర్శి మాట్లాడుతు ప్రతి శుక్రవారం శ్రీ ఆదిలక్ష్మీ దేవి అమ్మ వార్లకు,ప్రతి శనివారం శ్రీశ్రీశ్రీ మహావిష్ణువుస్వామి వార్లకు, ప్రతి మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివార్లకు, శ్రీ అభయాంజనేయ స్వామి వార్లకు, ప్రతి బుధవారం శ్రీ అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు, వైభ వంగా ప్రతివారం నిర్వహించడం జరుగుతుంది. భక్తులు అభిషేకాలలో, పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివార్ల అమ్మవార్ల కృపాకటాక్షలకు పాత్రులు కాగలరన్నారు.

బోగోలులో హోరెత్తిన ఎంఎల్ఏ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర–బిట్రగుంట : మే నెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజక వర్గం వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం శనివారం బోగోలు కూడలిలో హోరెత్తింది మండల వైకాపా కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శాసనసభ్యునికి గజమాలతో స్వాగతం పలికారు. పంచాయితీలోని వీధులలో ప్రచార రథం పై తిరుగుతూ వైకాపాకు ఓటు వేసి మూడవసారి హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా పరిషత్ సభ్యురాలు మద్ది బోయిన కీర్తన బోగోలు సర్పంచ్ పంది పార్టీ అనిత ఎంపీటీసీ సభ్యురాలు మంద కౌసల్య పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

వాట్సప్ నెంబర్ ద్వారా విద్యుత్ రంగాసేవలు తెలుసుకోవచ్చు ఎస్ఈవిజయన్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిన వాట్సప్ నెంబర్ 9133331912 ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. ప్రతి ఒక్క వినియోగదారుడు వారి మొబైల్ లో ఈ నెంబర్ ను ఫీడ్ చేసుకోవాలని దీనివల్ల వినియోగదారునికి చాలా ఉపయోగాలు ఉన్నాయని వివిధ రకాల సేవల గురించి తెలుసుకొనవచ్చుని తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించిన

సిటీ రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలోతీసుకోవాల్సిన వివిధ ఏర్పాట్లను నెల్లూరు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి శనివారం పర్యవేక్షించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసి ఉన్న రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి అవసరమైన రక్షణా చర్యలు, బారికేడ్లు, పోలీసుల చెకింగ్ వ్యవస్థ, సిసి కెమెరాల ఏర్పాటు, పౌరులు సంచరించకూడని నిషేధిత ప్రాంతాల మార్కింగ్, తదితర ఏర్పాట్లను డిఎస్పి శ్రీనివాసులురెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిటీ తహశీల్దార్, సర్వేయర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మాలకొండ ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయంగా రూ 9,42,577లు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలో అయ్యవారిపల్లి పంచాయతీలో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆదాయము వివిధ రూపాలలో రూ 9.42.577 వచ్చినట్లు శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు .

వైసీపీ కీలక నేత టీడీపీ లో చేరిక

విశాలాంధ్ర - కావలి : పట్టణ 6వ వార్డు వైసీపీ ముఖ్య నాయకులు గుడిపల్లి శ్రీను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం కావలి టీడీపీ కార్యాలయంలో 6వ తెలుగుదేశం నాయకులు జంపాని ప్రసాద్, తలపల రమణయ్య ఆధ్వర్యంలో గుడిపల్లి శ్రీను తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టీడీపీ - బీజేపీ - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ క్రిష్ణారెడ్డి సేవా కార్యక్రమాలు చూసి, ఆయన పై ఉన్న నమ్మకంతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగలడన్న విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

ఏసినగర్‌లో ఖలీల్‌అహ్మద్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 14వ డివిజన్ ఏసినగర్, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్‌అహ్మద్ ఇంటింటికి వెళ్ళి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.డివిజన్‌లో గడప గడపకు పర్యటిస్తూఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆశీర్వదిస్తున్నారన్నారు. స్థానిక డివిజన్‌లో ప్రజలకు ఇబ్బందులులేకుండ సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు దాదాపు అన్నీ పనులు పూర్తి చేశామన్నారు. వైఎస్ఆర్.కాంగ్రెస్ పార్టీని బలపరిచి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని, నగర నియోజకవర్గ అభ్యర్థి నన్నుఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - కావలి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే 13వ తేదీన జిల్లాలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కావలి విశ్వోదయ కళాశాలలో ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల18వ తేదీన ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల18వ తేదీ నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీ నాటికి ఎన్నికల్లో నిలిచే అభ్యర్థుల జాబితాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు అవసరమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను ర్యాండమైజేషన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ర్యాండమైజేషన్ చేసిన విధంగా ఇ.వి.ఎం.లను ఈరోజు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. పీ.ఓ, ఏ.పి. ఓలకు ఎన్నికలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మరో విడత ఈనెల 15వ తేదీన పి.ఓలకు, ఏ.పీ.ఓలకు ఎన్నికలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కావలి సమీపంలో ని రుద్రకోట వద్ద స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ సీనా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ తనిఖీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ కార్యకలాపాలను కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు విచ్చేసిన కలెక్టర్ వివిధ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా, సి విజిల్ ఫిర్యాదులు, చెక్‌పోస్టుల తనిఖీలు మొదల్కైన విభాగాల కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట నెల్లూరుసిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ వున్నారు. ఈవీఎం గోడౌన్ తనిఖీ:నెల్లూరు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్‌ను కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. మొదటి విడత ర్యాండమైజేషన్‌లో అసెంబ్లీ నియోజకవర్గాలు, లోక్‌సభ నియోజకవర్గానికి కేటాయించిన ఈవీఎంలను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఈవీఎంల నోడల్ అధికారి పద్మాదేవి ఉన్నారు.

నక్షత్ర ఐఐటి జెఈఈ అకాడమి విజయ కేతనం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పట్టణంలోని నక్షత్ర ఐఐటి, జెఈఈ అకాడమి స్థాపించిన ద్వితీయ సంవత్సరంలోనే కందుకూరు పట్టణంలోని 89 .శాతం ఉత్తీర్ణతతో ఘన విజయం సాధించడం జరిగిందని అకాడమీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు ఘన విజయం సాధించిన సందర్భంగా నక్షత్ర ఐఐటి ,జెఈఈ అకాడమిలో విద్యార్థులు తల్లి దండ్రులతో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఫలితాలలో 470కి గాను 464 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించారాన్నారు. 460కి పైగా 7మంది, 450 కి పైగా 24మంది, 400కి పైగా 72 మంది విజయం సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ లో 985 మార్కులతో మొదటి ర్యాంకు ను సాదించిన ఘనత తమ ఆకాడమిది అని అన్నారు. 980లో పైగా ముగ్గురు విద్యార్థులు, 970 కి పైగా 12 మంది, 950కి పైగా 27 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. బాగా చద వగల్గిన విద్యార్థులు తక్కువ మంది ఉన్నా ,ఎక్కువమంది మంచి మార్కులు సాధించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యాపక, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ ఇచ్చిన హామిని నెరవేర్చాం

మాజీ ఎంపీ మేకపాటి

విశాలాంధ్ర -మర్రిపాడు: ఎన్నికల ముందు 2019లో వైఎస్సార్సీపీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని 99%శాతం అమలు చేసిందని, ప్రజల అభీష్టం మేరకు ప్రతి సంక్షేమ పథకాన్ని అందచేశామని, ప్రజా ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఖాదర్ పూర్ గ్రామంలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట తప్పిందని, ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు స్వీకరించిన ఆనంతరం నాలుగు విడతల్లో రుణమాఫీ చేసి వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే మహిళలు ఆర్థికంగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల ద్వారా కోట్లాది రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని ఎదుర్కొనలేక చంద్రబాబు పవన్ కళ్యాణ్, బిజెపితో జతకట్టి మరోసారి మోసపూరిత వాగ్దానాలతో ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాటలు ఎవరూ నమ్మవద్దన్నారు. అర్హతే ప్రమాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేసి మేలు చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చారన్నారు. ఆదే విధంగా 2024లో మెనిఫెస్టో ప్రకటన అనంతరం వచ్చే వైసీపీ ప్రభుత్వంలో ప్రతి హామిని పూర్తి చేస్తారన్నారు. మెట్ట నియోజకవర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాలు సస్యశ్యామలం అయ్యేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు శాసనసభ్యునిగా మేకపాటి విక్రమ్ రెడ్డి ని అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కృష్ణా రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ సుబ్బి రెడ్డి,మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, భీమవరం సోసైటీ అధ్యక్షులు సోమల మాధవ రెడ్డి,జే సి ఎస్ కన్వీనర్ మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణం

విశాలాంధ్ర - రాపూరు : పెంచలకోన క్షేత్రదేవస్థానంలోశని వారం సందర్భంగా ఉదయం గం.4. అభిషేకం,గం.10.30.కి కళ్యాణోత్స వం,మరియు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండి తుల మంత్రోచ్చరణలతో మంగళవాయిద్య, గిరిజనుల వాయిద్య నడు మ సహస్రధీపాలంకరణ సేవ(ఊంజ ల్ సేవ) వైభవంగా నిర్వహించడమై నది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం కార్యక్ర మాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె వి సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వ హించడం జరిగింది.